# బాధ్యత

చిట్టి పెళ్ళి అయిపోయింది.

చిట్టి అత్తవారింటికి వెళ్ళిపోతుంది.

పెద్దబరువు భుజాలమీదనుంచి దింపుకున్నట్టు గాఢంగా వొకనిశ్వాసం వదిలేడు కామేశ్వరరావు. రెండేళ్ళే కాళ్ళకు బలపాలు కట్టుకొని ఈవూరు కాకుంటే మరోకవూరు, ఈ సంబంధం కుదరకపోతే మరొకటి కుదురుతుందని, తిరిగిన తన శ్రమ ఈనాటికైనా ఫలించిందనే ఆనందం, ఇకమీదట కుమార్తె దూరమౌతుందనే విచారం కామేశ్వరరావు ముఖంలో తొణికిసలాడుతున్నాయి.

కామేశ్వరరావుకి, తను యింకా సంబంధాల కోసం తిరుగుతున్నట్టే అనిపించింది. అంతలోనే వీధిలో పెళ్ళిపందిరి, పందిట్లో ఎద్దులబండిలో కూర్చున్న చిట్టి కనుపించేసరికి అతని కళ్ళవెంట నీళ్ళు జలజల రాలినై.

కోడలిని తీసుకుపోదామని వచ్చిన విశ్వనాథయ్య కామేశ్వరరావు బాధపడటం గమనించి, తనుకూడా విచారించాడు.

"ఏమిటోయి బావా! చిన్న పిల్లాడిలా విచారిస్తావ్? ఆడపిల్లన్న తరువాత ఏ అయ్యచేతిలోనో పెట్టడమేకదా తలిదండ్రుల బాధ్యత. కోడలిని నాకూతురిలా చూసుకొంటాను. నువ్వేం దిగులు చెందకు."

వియ్యంకుడి మాటలవలన కామేశ్వరరావుకు కొంత వుపశాంతి కల్గింది. తొలిసారి తోడులేకుండా, కుమార్తె నొక్క దాన్ని అత్తింటి కంపివేయవలసివచ్చిందనే విచారం మాత్రం వుండిపోయింది.




కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట. మద్రాసు-14
ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు:
మెసర్సు సీతారామ్‌జనరల్‌స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.

కుమార్తె అత్తవారింటికి వెళ్ళిపోతుందని కాంతమ్మ దుఃఖించింది. పదహారేళ్ళు కని పెంచిన ప్రేమ, చిట్టి తమకిక దూరమవుతుందనే క్షోభ, ఇన్నాళ్ళకైనా చిట్టికి పెండ్లిచేసి తమ బాధ్యత సక్రమంగా నిర్వర్తించుకున్నామనే సంతోషం ఆమె హృదయంలో సమ్మిళితమై, ఆమెలో ఏదో తెలియని సంచలనం కలిగించినై.

"అక్కయ్య బావగారివూరు వెళ్ళిపోతుంది!" బాబుకి దుఃఖం పెల్లుబికి వచ్చింది—నేటినుంచి కథలు, కబుర్లూ చెప్పే అక్క దూరమౌతుందని.

చిట్టి పరిస్థితి సరేసరి. పుట్టినప్పటినుంచి తన్ను అల్లారుముద్దుగా పెంచిన తల్లిదండ్రుల వొదిలి పోవలసివచ్చిందనే విచారం, తన

## గుమ్మా ప్రసాదరావు

జీవితంలో నూతనాధ్యాయం ప్రారంభమవబోతుందనే ఆనందం, అత్తమామల వొదికలో జీవించాలనే భయం చిట్టిని వుక్కిరిబిక్కిరి చేసినై

"అమ్మా! పుట్టినింటికి మెట్టినింటికి కీర్తి తే తల్లీ!"

"అమ్మా!" చిట్టి వెక్కి వెక్కి ఏడ్చింది.

ఏడవకూడదు తల్లీ!" అంది. కాని తను కూడా ఏడవకుండా వుండలేక పోయింది.

## 2

ఏదో సంబంధం చూడాలని బయలుదేరిన కామేశ్వరరావుకి రైలులో చిన్ననాటి స్నేహితుడైన విశ్వనాథయ్య తటస్థపడ్డాడు.

మాటల సందర్భంలో కామేశ్వరరావు, ఎదిగి కూర్చున్నపిల్లకు పెండ్లిచేయలేదని, తగిన సంబంధం దొరకటంలేదని, దొరికినా వారడిగేకట్నాలు యిచ్చుకునే స్థితిలో తాను లేనని అంటూ వాపోయాడు.

స్నేహితుని దురవస్థను, స్థితిగతులను గమనించిన విశ్వనాథయ్య విచారాన్ని వెలిబుచ్చాడు. తనకొడుకు చిట్టి కీడౌతాడని, యిష్టమైతే ఆమెను తన కోడలిగా చేసుకుంటానని మాట యిచ్చాడు.

స్నేహితునిమాట విని పొంగిపోయాడు కామేశ్వరరావు. విశ్వనాథయ్య తన వాగ్దానం నెరవేర్చుకున్నాడు.

* * *

విశ్వనాథయ్య స్నేహితునికిచ్చిన వాగ్దానం నెరవేర్చడం రాజమ్మ సహించలేకపోయింది. తన తమ్ముడి కూతుర్ని కోడలిగా చేసుకోవాలని వుబలాటపడ్డ రాజమ్మ భర్తతో పోట్లాడింది. అయినప్పటికి విశ్వనాథయ్య తన మనోనిశ్చయం మార్చుకోలేదు.

రాజమ్మ తన వుద్దేశం నెరవేరకపోవడానికి కారకులెవరాఅని ఆలోచనల గుం ణిలో చూసింది. చిట్టి కనిపించింది. చిట్టిపై ఆమెకు చెప్పలేని ఆగ్రహం కల్గింది.

చిట్టి అత్తింట అడుగుపెట్టగానే అత్తగారి ఆగ్రహాన్ని చవి చూసింది.

కోడలిని నలుగురిలోనూ కించపరచడ అయిలాలికి ఆనందంగా తోచింది. తన లెంత దుఃఖిస్తే అంత ఆనందించాలని ఆ ఊహ! అడిగినవారితోటి, అడగనివారితో తనకోడలు నల్లనిదని, పల్లెటూరిదని చెప్పేది రాజమ్మ. యదార్థానికి చిట్టి ఛాయ అయినప్పటికి పురుషుల్ని ఆకర్షించే అందం ఆమెలోవుంది. పల్లెటూరిలో చిన ఆమెలోనూ విశాలభావాలున్నా

కోడలొచ్చిన నాటినుంచి రాజమ్మ ఆటున్న పుల్ల యిటు వేసేది కాదు. క్షణం కోడలికేదో పని పురమాయిస్తూ వుండేది.

భర్తతో వొకక్షణం వుల్లాసంగా గ దామన్నా చిట్టికివీలునిచ్చేదికాదు రాజ చిట్టి లోలోన ఏడుస్తూ అత్తగారి ఆ శిరసావహించేది.

మూర్తికి భార్యపడ్డలేమి అర్థమైంది తెల్లవారుఝామున ఏనాలుగంటలకో రాత్రి పదిగంటలవరకు ఎడతెరిపిలేకు చాకిరిచేస్తున్న భార్యనుచూసి విసుక్కు వాడు.

"ఒరేయి! బాబూ! చూచేవురా నా కోడికంటె ముందేలేచి రాత్రి పది వరకు ఏదో పనిచేస్తూనే వుం అబ్బాయికి కాఫీ యిచ్చిరావే' అంటే తీరిక లేదనో, పని కాస్తా మిగిలిపోయి మధ్యలో మానేస్తే బాగుండదనో 'అత్తయ్యా మీరే యిచ్చిరండి' అంటుంది. అయినా బాబూ! ఏమి

పన్లు...పల్లెటూరిపిల్లకదూ! .'' అగ్నికి ఆజ్యం అన్నట్టు అసలే భార్యపై చిరాకుగావున్న కొడుకుతో తగిన మాటలు చాడీలు చెప్తూండేది రాజమ్మ.

నిజానికి తన తల్లి చిట్టికి అరక్షణం కూడా విశ్రాంతి నివ్వకుండా పనులు కల్పిస్తూ నూతన దాంపత్యంలో ఆనందాన్ని అనుభవించే అవకాశం కలుగకుండా చేస్తున్నదని మూర్తికేం తెలుసు?

తల్లి చెప్పినట్లు తన భార్య పల్లెటూరి మనిషిని, ఆమెకు గొడ్డులా పని చేయడం తప్ప వుల్లాసంగా జీవించడం చేతగాదని భావించేవాడు. అలాంటి గొడ్డుతో కాపురం చేయడానికి అతని మనసొప్పలేదు.

ఎప్పుడైనా పనుల ఒత్తిడి తగ్గి భర్తవద్దకు వెళ్ళితే చిట్టిని సూటిపోటి మాటలంటూ ఆమె మనస్సు గాయపర్చేవాడు.

చిట్టి జీవితం ముళ్ళబాటపై నడకలాగ సాగుతోంది. ఇంటికి యింటెడు చాకిరీ చేయలేక నానాటికి కృశించిపోయింది. ఒక వంక అత్తగారి అధికారపు అదలింపులు వేరొక వంక నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించే భర్త—చిట్టికి జీవితంపై రోత కలుగజేసేది

భర్తకు అత్తకు లోకువైన ఆమెను ఆ యింటిలో పని మనుషులు సహితం హేయభావంతో చూసేవారు. కేవలం తనుకూడా ఆయింటిలో వొక దాసిదానివలె భారంగా కాలాన్ని వెళ్ళబుచ్చుతోంది.

## 3

విశ్వనాధయ్య యెప్పటికప్పుడు పరిస్థితులు గమనిస్తూండేవాడు. భార్య, కొడుకు కలసి కోడల్ని చులకనగా చూస్తున్నారని బాధపడేవాడు.

తను స్నేహితునకిచ్చిన మాటప్రకారం అతని కూతుర్ని కోడలిగా చేసుకోగలిగాడే కాని ఆమెకు తన యింటిలో తగిన స్థానం యివ్వలేకపోయానని అహోరాత్రాలు బాధపడేవాడు. తను స్నేహితుని కెంతో అపచారం చేశానని అతని హృదయం తల్లడిల్లేది,

"ఆపిల్లపై నీకెందుకింత కక్ష?" అని విశ్వనాధయ్య భార్యనడిగితే, "ఆ పిల్లపై మీకెందుకంత అపేక్ష?" అని ఎదురు ప్రశ్న వేసేది రాజమ్మ, కతవిధాల భార్యకు చెప్పాడు కోడలిని సరిగా చూడమని. కాని ఆమె పెడచెవిని పెట్టేది, అతని హితబోధలన్నీ బూడిదలో పోసిన పన్నీరులా నిష్ప్రయోజనమయ్యాయి. భార్యకు చెప్పి లాభం లేదని తెల్సుకొని, కొడుక్కి చెప్పాడు, అగ్నిసాక్షిగా పెండ్లాడిన అర్ధాంగి నలా బాధలు పెట్టడం భావ్యం కాదని. అప్పటికేవిష పూరితమైన మూర్తి హృదయంలో అమృత తుల్యమైన విశ్వనాధయ్య మాటలకు తావు లేకపోయింది. భార్యపై రోత జనించిన



పొరుగూరికి

చిత్రం: గోటూరి నరసింహమూర్తి.

మూర్తికి తండ్రిమాటలు ప్రీతి గొల్పలేక పోయాయి.

## 4

మూర్తికి నానాటికి భార్యపై అసహ్యం అధికమైంది. ఇంటిదగ్గరుంటే భార్యతో గడపాలని—గడపడం యిష్టంలేని మూర్తి భోజన సమయాలలో తప్ప మిగతా వేళలలో యింటికి వచ్చేవాడు కాదు.

మొదట్లో మూర్తి ప్రవర్తన అర్థం చేసుకోలేనప్పటికి రాజమ్మ కొంత కాలానికి గ్రహించింది. కోడలిపై ద్వేషం కొద్ది చేచేతులా కొడుకు మనసులో విషం నూరి పోసి వాడిని యింటిపట్టు వుండకుండా చేసింది తనేనని గుర్తించేసరికి ఆమె హృదయం వెయ్యి చెక్కలైంది.

పరిస్థితి యింకా బాగా ముదిరితే కొడుకు తనవాడు కాకుండా పోతాడని అనుమానం ఆమెకు కలిగింది. అంతవరకు కోడలిపై ఆమె కున్న ద్వేషమంతా సూర్యరశ్మి సోకగానే హరించిపోయిన మంచు బిందువుల్లా హరించి పోయింది.

ఒకనాడు మూర్తి యింటికి వస్తూనే తల నొప్పితో బాధపడుతూ పక్కమీద వాలి పోయేడు. మందు రాయబోయిన చిట్టిని తనవద్దకు రావద్దంటూ కసరి కొట్టాడు

(64 వ పేజిచూడండి)

# జీవనలీల

వనవిహారితప్పు ఏమిటో మతికి బోధపడలేదు. దాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి కలగలేదామెకి. వనవిహారిమాటల్లో హృదయం, సానుభూతీ ఉన్నాయి. పుట్టి పెరిగిన ఊరువిడిచి, నా అన్నవారి నందర్నీ విడిచిపెట్టి—చిన్నపిల్లతాను ఆ అపరిచితమైన విచిత్ర జగత్తులోకి వచ్చిపడిందన్న సంగతి ఒక్క వనవిహారి వినా కుముద్ స్నేహితుల్లో ఎవరికీ తెలియనేలేదు. రెండురోజులు పోయాక ఓనాడుదయం వనవిహారి మళ్లీ వచ్చాడు. "రా, కుముద్! ఇవాళే వెడదాం రండి, భోజనం ఇవాళ్టికి అక్కడే చెయ్యవచ్చు" అన్నాడు.

కుముద్ ఆవులిస్తూ "వస్తాంలే, వస్తాం. ఇంత హడావిడి ఎందుకు?" అన్నాడు.

వనవిహారిముఖం కొంచెం గంభీరంగా కనిపించిందిప్పుడు. "నీ సంగతేమిటో చెప్పు కుముద్. ఆశ్చర్యమయింది నువ్వు మాపైపుకి వచ్చి. రమ్మంటే ఆవలిస్తావేమిటిప్పుడు? వారంరోజులు నువ్వు కనిపించకపోతే బెంగపెట్టుకుంటుందికదా మాకు! హఠాత్తుగా మమ్మల్నందర్నీ వదిలేశావల్లే ఉందే?" అన్నాడు.

"వదిలెయ్యటమా? అలా త్యజించే స్వభావం లేనే లేదు [illegible] ఊరికే అలసటమూలంగా వచ్చింది ఆవలింత"

"ఆ సమయం పడుకుని ఉన్నా అలసటేనా! సరే ఇవాళ[illegible]మని అడగనులే."

"అడగటం ఎందుకు? రేపో—ఎల్లుండో చటుక్కున వచ్చిపడతాం, చూస్తూ ఉండు"

వన విహారినవ్వాడు. "బహుశా ఈలోగానే జయచటుక్కు ఇక్కడికి రావచ్చు. ఆమెవచ్చి నీ కేంగాస్తి చెయ్యనున్నదో ఊహకి అందటంలేదు. ఈపిలని లాక్కుపోయి ఓనెల్లాళ్ళు నీ కనపడకుండా దాచేస్తుందేమోలే."

వనవిహారి పిల్ల అనటం కుముద్ కి బాగానేఉంది. అయినా "అదేమిటి మళ్ళీపిల్ల అని అంటావ్?" అన్నాడు.

వన విహారి వెళ్లిపోయాక "పోనీ వెడదాం రారాదూ ఓనాడ—అన్ని విధాల చెప్పి వెళ్లాడాయె"అన్నది కుముద్ తో మతి. కుముద్ నవ్వుతూ—"అతడేమిటి చెప్పేది! అతడి నోటిమీదుగా చెప్పించినవారు మరొకరు. ఆమె పేరు జయ. ఆవిడ, అతడి భార్య. వెడదాం, ఈలోగానే ఎప్పుడో ఒకసారి వెడదాం" అన్నాడు.

(ఇంకా ఉంది)

# ★ బాధ్యత ★

(27-వ పేజీ తరువాయి)

మూర్తి. తన బాధ్యత మరచి ప్రవర్తించిన ఫలితాన్ని గమనించి రాజమ్మ కుమిలిపోయింది.

మర్నాటికల్లా మూర్తికి జ్వరం తగిలింది.

ఉపచారాలు చేయబోయిన వారినందరిని తన కేమీ వుపచారం చేయనవసరం లేదంటూ మూర్తి వారించేవాడు. గతిలేక రాజమ్మ వొకటి రెండు రోజులూరుకుంది.

రోజురోజుకి జ్వరం తీవ్రరూపం దాల్చింది. విశ్వనాథయ్య మంచి డాక్టర్ని కుదిర్చాడు. రాత్రిపగలు నిద్రాహారాలు మాని చిట్టి భర్తకు సేవచేసింది.

ఉత్తమురాలైన కోడలిని కష్టపెట్టినందుకు రాజమ్మ విచారించింది. ఇన్నాళ్ళకైనా భార్య కోడలిని అర్థం చేసుకున్నందుకు విశ్వనాథయ్య ఆనందించేడు.

డాక్టరిచ్చిన మందులవల్లా, చిట్టి సేవల ఫలితంగాను మూర్తికి నెమ్మదించింది.

కొడుకుపై ఆశలు వదులుకొన్న రాజమ్మ అమితానందం పొందింది. డాక్టర్ని వేనోళ్ళ కొనియాడింది, తన కుమారుని బ్రతికించినందుకు.

"నేనిచ్చిన మందులకన్నా మీ కోడలు చేసిన సేవఫలితంగానే మీ అబ్బాయి బ్రతికేడంటూ" డాక్టరు అన్నమాటలు విని రాజమ్మ కంట తడిపెట్టుకుంది, కోడలిని అర్థంలేని ద్వేషంతో కష్టపెట్టినందుకు.

డాక్టరు మాటలువిని మూర్తి చకితుడయ్యాడు. భార్యపై తను చూపిన నిరాదరణకి-భార్య తనపై చూపే ఆదరణకి వ్యత్యాసం తెలుసుకొని చింతించాడు. నిద్రాహారాలు లేక కృశించిన భార్యను చూసి "నన్ను క్షమించవూ?" అంటూ ప్రార్థనాపూర్వకంగా అడిగాడు.

బత్తాయిరసం భర్తకిద్దామని వెళ్ళిన చిట్టి భర్తమాటలు విని దిగ్భ్రాంతి చెందింది.

భార్యను దగ్గరకు తీసుకుంటూ మళ్లీ అడిగాడు: "నీ పట్ల నీచంగా ప్రవర్తించిన నన్ను క్షమించవూ...?"

"మిమ్మల్ని సరిగా గౌరవించక మీలో అశాంతిని రేకెత్తించిన నన్నే మీరు క్షమించాలి?" లాలనగా అన్నది చిట్టి.

"చిట్టీ నీ హృదయం ఎంత విశాలమైంది!"

కిలకిల నవ్వింది చిట్టి.

వేయివీణ లొక్కసారి తన హృదయంలో మ్రోగినట్టు సంతసించాడు మూర్తి.

బయటనుంచి వారి సంభాషణ విన్న విశ్వనాథయ్య, నేటితో తన బాధ్యత తీరిందని ఆనందించాడు. ★

# ★ అసలు సంగతి ★

(28-వ పేజీ తరువాయి)

అమ్మతో చెప్పి ఆపితే నీ మేలు మర్చిపోలేను చెల్లాయీ.

అన్నయ్య,
మూర్తి."

* * * *

"అన్నయ్యకు,

నీ ఇష్టప్రకారమే అమ్మతో అన్నీ చెప్పి ఒప్పించాను. కాని చివరకు ఒకటన్నది. మతాంతరం కాకుంటే నువ్వు అభిలాష పడుతూన్న ఏ కులస్థురాలైనా అమ్మకు అభ్యంతరము లేదట. కనుక ఎవర్నయినా ఏరుకోవచ్చు.

మరి చూసుకో అన్నా.

చెల్లాయి,
సావిత్రి."

* * * *

"చెల్లాయీ!

అయితే నేను వుంటూన్న ఇంటివారమ్మాయి, డాక్టరు చదువు చదువుతూన్న అరుంధతిని చేసుకోదల్చానని అమ్మతో చెప్పి అప్పడాలు, ఒడియాలు సిద్ధం చెయ్యమని చెప్పు. ఇది నిర్ణయం అయిపోయింది. అమ్మ అనుమతికోసమే ఇంతకాలం ఆగాను. ఇప్పుడు లభించింది కనుక బైటపెట్టాను. పిల్లవాళ్లు మనవాళ్ళే! భయపడనక్కర్లేదు.

మూర్తి."

* * *

"అన్నయ్యా,

బాగుంది. బలేటక్కరి. అందుకా ఇంత నాటకం! అమ్మకూడా తెలివైనదే లే. ఈ సంగతి అమ్మకు ఈ మధ్యనే తెలిసింది. ఎవరితోనో తిరుగుతున్నావని, సినిమాలకు వెళ్లటం సాగించావని ఆ వూరినుంచివచ్చిన వాళ్లు చెప్పారు. అందుకే అమ్మ ఇంత తొందరపడింది. 'నల్లగా వున్నది అమ్మాయి' 'బలే నాజూకు పిల్ల!' 'పెద్దగా బాగులేదు' అనేవారి వర్ణన విని పరాయిమతం పిల్లను చేసుకోదల్చావని భయపడింది. మన వాళ్ళయితే అంతకన్నా కావలసిందేముంది?

వెంటనే బయల్దేరిరా. వివరాలు తెలుసుకుంటాం.

చెల్లాయి,
సావిత్రి." ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad